క్లుప్తంగా

పెద్దాపురం మున్సిపల్ కమిషనర్‌గా పద్మావతి



పెద్దాపురం: పెద్దాపురం మున్సిపల్ కమిషనర్‌గా కేవీ పద్మావతి నియమితులయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఉన్నతాధికారులు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత కమిషనర్ జంపా సురేంద్ర విశాఖ కార్పొరేషన్‌గా ఏటగా బదిలీ కాగా ఆయన స్థానంలో నిడదవోలు మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న పద్మావతి ఇక్కడకు వచ్చారు. మరో రెండు రోజుల్లో ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు.

బంగారు, వెండి పుష్పాలతో మరిడమ్మకు పూజలు



బంగారు, వెండి పుష్పాలతో పూజలు అందుకుంటున్న మరిడమ్మ అమ్మవారు

పెద్దాపురం: స్థానిక మరిడమ్మ అమ్మవారికి శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్‌వీ రామ్మోహనరావుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, చండీహోమం నిర్వహించారు.

జిల్లా స్థాయికి క్రికెట్, ఖోఖో జట్లు



ఖోఖో బాలికల విజేత జట్టును అభినందిస్తున్న జోగారావు తదితరులు

సామర్లకోట: స్థానిక 8వ సచివాలయానికి చెందిన క్రికెట్, ఖోఖో జట్లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు సచివాలయ కార్యదర్శుల పట్టణ సంఘ కార్యదర్శి జోగారావు తెలిపారు. నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు పెద్దాపురంలో జరుగుతున్న విషయం తెలిసిందే. క్రికెట్‌లో పురుషుల జట్టు సామర్లకోట మండలం పనసపాడు జట్టుపై విజయం సాధించగా, ఖోఖోలో బాలికల జట్టు సామర్లకోట మండలం వేట్లపాలెం జట్టుపై విజయం సాధించి జిల్లా స్థాయికి చేరుకున్నాయి. రెండు జట్ల సభ్యులను 14వ వార్డు కౌన్సిలర్ స్వయం భారపు వీరభద్రరావు, సచివాలయ కార్యదర్శి జోగారావు అభినందించారు.

ఆనూరులో భగవద్గీత శ్లోకాల పోటీలు



మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకం వినిపిస్తున్న విద్యార్థి

పెద్దాపురం: ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా భగవద్గీత ప్రచార సమితి వ్యవస్థాపకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం మండలం ఆనూరులో భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వహించారు. దర్భా వెంకటేశ్వర శర్మ న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా సీనియర్లు, జూనియర్ల విభాగాల్లో విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం మల్లికార్జున స్వామి గీతా ప్రవచనం చేశారు. నిర్వాహకుడు సత్యకుమార్, కృష్ణ మనోహర్, వేద గీతామత, అంబిక, శ్రీదేవి, హర్షిత ఆలయ కమిటీ సభ్యులు వివిఎస్ చక్రవర్తి, ఎస్ఎస్‌వి మూర్తి, ఎస్ఎస్‌వీ అప్పాజీ, యు.సుధీంద్ర, ఆలయ అర్చకులు ఆఖండం సతీష్‌శర్మ, కె.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతివర్ధన సేవలు అభినందనీయం



గ్రామీణ యువతకు యూనిఫాం అందజేస్తున్న నారాయణమూర్తి


పెద్దాపురం: మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల, వయోవృద్ధుల ఆశ్రమాన్ని వికలాంగుల సంక్షేమ, వయోవృద్ధుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాటంశెట్టి నారాయణమూర్తి శుక్రవారం పరిశీలించారు. ఆశ్రమ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసి నిర్వాహకులు వీరబాబు సత్య దంపతులు అభినందించారు. అనంతరం తిరుపతి గ్రామ యువతకు కబడ్డీ క్రీడా సామగ్రి,. యూనిఫాంను ఆయన పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు తుమ్మల అచ్యుతరామయ్య, సుందరెడ్డి రాజు, పాఠశాల డైరెక్టర్ వీరబాబు, ప్రిన్సిపాల్ సత్య తదితరులు పాల్గొన్నారు.



సామర్లకోట ఈటీసీలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ



సామర్లకోట ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



సామర్లకోట మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఆధ్వర్యంలో..



పిఠాపురం కోర్టుల సముదాయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న న్యాయమూర్తులు



పిఠాపురం ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూలులో డాక్టర్ ఉమర్‌ఆలీషా ఆధ్వర్యంలో..



గొల్లప్రోలులో జాతీయ పతాకానికి వందనం సమర్పిస్తున్న పోలీసులు

గర్వంగా నింగికెగసిన త్రివర్ణ పతాకం

- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పెద్దాపురం: 75వ గణతంత్ర వేడుకలు పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జే.సీతారామారావు పతాకావిష్కరణ చేశారు. స్థానిక కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి చంద్రమౌళి, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ లతాకుమారి, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ రవికుమార్ జాతీయ పతాకావిష్కరణలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జంపా సురేంద్ర పతాకావిష్కరణ చేయగా చేయగా మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, వైస్ చైర్ పర్సన్ కనకాల మహాలక్ష్మిలు హాజరయ్యారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ అశోక్‌కుమార్ పతాకాష్కరణ చేయగా జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా తదితరులు హాజరయ్యారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వజ్రపు జితేంద్ర, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ దైవకుమార్, నవోదయ విద్యాలయలో విద్యాలయ ప్రిన్సిపాల్ కమలంలు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

నవోదయలో..

స్థానిక నవోదయ విద్యాలయలో ప్రిన్సిపాల్ ఆర్.కమలమ్మ అధ్యక్షతన గణతంత్ర వేడుకలు నిర్వహించారు. రాజమహేంద్రవరం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.భానుప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై ఈ విద్యాలయలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని వారందించిన సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య, లెఫ్టినెంట్ సనపల సత్యనారాయణ, కిశోర్, పీఈటి సత్యనారాయణ, జగన్‌మోహనరావు సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఆర్డీవో



స్థానిక కోర్టు ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి చంద్రమౌళి

సామర్లకోటలో..

సామర్లకోట: మండలంలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపాల్, (డిప్యూటీ సీఈఓ) జె వేణుగోపాల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ డి శ్రీలలిత జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈటీసీ ఫ్యాకల్టీలు పి. శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ప్రసాద్, బి ఆంజనేయులు, డిప్యూటీ తసీల్దార్‌లు ఆర్ శ్రీనివాసరావు, ఆర్ పవన్‌కుమార్(రీసర్వే), వీఆర్వోలు ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఎంఈఓలు వై శివరామకృష్ణయ్య, పి పుల్లయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జె.రామారావు జాతీయ జెండా ఎగురవేయగా చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్లు ఉబా జాన్‌మోజెస్, గోకిన సునేత్రదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. పోలీసు స్టేషన్‌లో సీఐ డి. సురేష్ జాతీయ పతాకాన్ని ఎగుర వేయగా ఎస్సైలు మూర్తి, మోనిక, అడపా గరగారావు తదితరులు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో స్టేషన్ మేనేజరు ఎం.రమేష్ , ఆర్పీఎఫ్ స్టేషన్ వద్ద ఎస్సై రామకృష్ణ, జీఆర్పీ స్టేషన్‌లో ఎస్సై లోవరాజు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ ఇ.లక్ష్మి, సచివాలయాల వద్ద అడ్మిన్‌లు, పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఎగుర వేశారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద..

స్థానిక వైఎస్సార్ సీపీ పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ నాయకుడు దవులూరి సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్, గోకిన సునేత్రదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఓఫర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో స్థానిక సంపెంగతోట చక్రవర్తి అపార్టు మెంట్ వద్ద పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. భారతమాత సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొరకపూడి చిన్నయ్యదొర ముఖ్య అతిథిగా హజరయ్యారు. మినిస్ట్రీస్ ప్రతినిధి కేసవరపు రామోహనరావు, ఎం.సత్యనారాయణ, రాంబాబు, బాబీ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాక వందనం చేస్తున్న తహసీల్దార్ ప్రసాద్

ఘనంగా గణతంత్ర దినోత్సవం

పిఠాపురం: భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం పిఠాపురం పట్టణం, మండలం, గొల్లప్రోలు నగర పంచాయతీ. మండలాల్లో ఘనంగా నిర్వహించారు. పిఠాపురం కోర్టుల సముదాయం వద్ద 12వ అదనపు జిల్లా జడ్జి ఏ వాసంతి, సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సుధారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం రాజారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూలులో శ్రీవిశ్వవిజ్ఞాన విద్యా, ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్‌ఆలీషా, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ఆయా మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, వార్డు కౌన్సిలర్లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కొత్తపల్లి తహసీల్దారు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని తహసీల్దారు ప్రసాద్ ఆవిష్కరించారు. పిఠాపురం మున్సిపల్ కార్యాలయం, గొల్లప్రోలు నగర పంచాయతీ, గొల్లప్రోలు, పిఠాపురం ఎంపీడీఓ కార్యాలయాల్లో అధికారులు నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మహాత్మా గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.



సామర్లకోట తహసీల్దార్ కార్యాలయం వద్ద..



సామర్లకోట వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దవులూరి సుబ్బారావు



గొల్లప్రోలులో ఆకట్టుకున్న చిన్నారుల జాతీయ నాయకుల వేషధారణలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భానుప్రకాష్

ఉత్తమ సేవలకు పురస్కారాలు



జిల్లా కలెక్టరు నుంచి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సామర్లకోట ఏఓ సత్య, సామర్లకోట మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సుజాత, కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీరంగనాయకులు, మున్సిపల్ ప్రజారోగ్య విభాగం ఉద్యోగి అప్పారావు, పిఠాపురం వ్యవసాయ శాఖ ఏడీఏ స్వాతి, పిఠాపురం ఆర్ఐ వెంకటేశ్వరరావు

సామర్లకోట: విధి నిర్వహణలో అందించి సేవలకు పలువులు మండల అధికారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. మండల వ్యవసాయాధికారి ఐ.సత్య, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సుజాత కాకినాడలోని జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా నుంచి పురస్కారాలు అందుకోగా, 11వ సచివాలయ ఏఎన్ఎం ఎస్.దైవకృపకు జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో డీఎంహెచ్ఓ జె.నరసింహనాయక్ ఈ పురస్కారాన్ని అందించారు. వారిని ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు అభినందించారు.

పెద్దాపురం: పెద్దాపురం డివిజనల్ కో–ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మసకపల్లి శ్రీరంగనాయకులు, పెద్దాపురం మున్సిపాలిటీ ప్రజారోగ్య విభాగానికి చెందిన శివకోటి అప్పారావు పురస్కారాలు అందుకున్నారు.

పిఠాపురం: విధుల్లో విశేష ప్రతిభ కనబరిచిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయ శాఖల ఉన్నతాధికారులు అవార్డులు అందజేశారు.



జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నుంచి అవార్డు అందుకున్న ఏఎన్ఎం దైవకృప



అవార్డు అందుకుంటున్న పిఠాపురం కానిస్టేబుల్ మైనాబత్తుల కన్నబాబు

ఆకట్టుకున్న గాత్ర కచేరీ



గాత్ర కచేరీ చేస్తున్న మాళవిక సుమధర్

బోట్‌క్లబ్ : స్థానిక సంగీత విధ్వసభ–సంగీత నృత్యోత్సవాల్లో భాగంగా స్థానిక సూర్యకళామందిరంలో శుక్రవారం రాత్రి చెన్నైకి చెందిన మాళవిక సుమధర్ గాత్ర కచేరీ అందరినీ ఆకట్టుకుంది. కళ్యాణి వర్ణంతో ప్రారంభించి, నాట రాగంలో త్యాగరాజ పంచరత్న కీర్తన జగదానంద కారక, ఖమాస్ రాగంలో బ్రోచేవారెవరురా మొదలైన కీర్తనలు గానం చేశారు. ఆమె గాత్ర కచ్చేరిపై వయోలిన్‌పై మావుదూరి సత్యనారాయణశర్మ, మృదంగంపై మంగళగిరి శ్రీధర్, ఘటంపై మావుదూరి సూర్యప్రసాదరావు సహకారం అందించారు. పోతుల సూర్యకుమారి ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు

పెద్దాపురం: మండలంలోని పులిమేరు అభయాంజనేయ స్వామి ఆశ్రమంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆయుర్వేద వైద్య శిబిరంలో సుమారు 150 మంది వైద్య సేవలు పొందారు. యోగా ఆశ్రమ గురువు మసిముక్కల రామకృష్ణ ఆధ్వర్యంలో వైద్య సేవలందించారు. ఆయుర్వేదం, మిల్లెట్లతో ఆరోగ్య రక్షణ సాధ్యపడుతుందని రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రయంలో తుమ్మల అచ్యుతరామయ్య, మల్లిక్, బుల్లియ్య, నాని, సందరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రతకు కృషి

పెద్దాపురం: పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మండల విస్తరణాధికారి కె.రాజశేఖర్ అన్నారు. వికసిత్ భారత్ యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని కాండ్రకోట గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం .శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈఓపీఆర్‌డీ రాజశేఖర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించడం జరుగుతుందన్నారు. బీజేపీ నాయకుల విత్తనాల వెంకటరమణ, దుర్గా మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నాటకరంగాన్ని బతికించుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న శాంతారావు

పెద్దాపురం: మండలంలోని చంద్రమాంపల్లిలో స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి నాటక కళాపరిషత్ పోటీలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. కొటికలపూడి శ్రీనివాసరావు కళా ప్రాంగణంలో లంక ప్రసాద్ కళావేదికపై ప్రజా నాట్యమండలి కళాకారులు అభ్యుదయ గీతాలతో పోటీలను ప్రారంభించారు. స్నేహ ఆర్ట్స్ అధ్యక్షుడు గొందేశి రాజా అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు కాకినాడ అల్లూరి సీతారామరాజు నాటక కళా పరిషత్ అధ్యక్షులు దయానందబాబు, బి.శాంతారావు, కొత్తెం బాలకృష్ణ మాట్లాడుతూ నాటక రంగాన్ని బతికించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. స్నేహ ఆర్ట్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మూడోరోజు ప్రదర్శనల్లో భాగంగా కరీంనగర్ చైతన్య కళా భారతి ఆధ్వర్యంలో స్వప్నం రాల్చిన అమృతం, హైదరాబాద్ మిత్ర క్రియేషన్స్ వారి లక్ష్మణరేఖ, పి.రాయవరం సహృదయ ఆర్ట్స్ వారిచే నేరస్తులు నాటికలను ప్రదర్శించారు.

అక్రమ మద్యం పట్టివేత

కాకినాడ రూరల్: మండలం తూరంగి పగడాలపేట వద్ద యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఇంద్రపాలెం పోలీసులు పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు గురువారం రాత్రి ట్రైనీ డీఎస్పీ కె.ప్రమోద్, ఎస్సై బి.మణికుమార్, సిబ్బంది పగడాలపేట దగ్గరలో వై.జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మల్లాడి రాంబాబు అనే వ్యక్తి యానాం నుంచి మద్యం సీసాలు తీసుకువస్తుండగా పట్టుకున్నారు. ఆరు బీర్‌బాటిల్స్, ఒక వైట్‌హాల్, మద్యం ఫుల్‌బాటిల్స్ స్వాధీనం చేసుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే ప్రాంతంలో మరో వాహనాన్ని తనిఖీ చేయగా నర్సాపురం మండలానికి చెందిన తంగెళ్ల నగేష్ నుంచి ఆరు మద్యం ఫుల్‌బాటిళ్లను, రెండు బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం సీసాల స్వాధీనం

రౌతులపూడి: గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుంచి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు తుని సెబ్ ఎస్ఐ చిట్టిబాబు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామన్నారు. ఎస్.అగ్రహారంలో సారా విక్రయిస్తున్న వీరబాబును అరెస్టు చేసి అతని వద్ద నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు రౌతులపూడి ఎస్ఐ అబ్దుల్ నబీ తెలిపారు.

చీటింగ్ కేసులో వ్యక్తికి రిమాండ్

సామర్లకోట: మహిళను మోసగించిన కేసులో వ్యక్తికి రిమాండ్ విధించినట్లు సీఐ సురేష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక విలేకర్లకు విడుదల చేసిన ప్రకటనలో పట్టణానికి చెందిన ఓ మహిళ తాను ఇబ్బందిల్లో ఉన్నానని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, అక్కడే ఉన్న సామర్లకోటకు చెందిన కమ్మిల శ్రీనివాస్ తనకు చాలా పలుకుబడి ఉందని, న్యాయం జరిగేలా చేస్తానంటూ నమ్మబలికి సుమారు రూ.1.27 లక్షల వరకూ ఆమె నుంచి తీసుకుని పరారయ్యే ప్రయత్నం చేశాడు. ఇంతలో ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేయగా శ్రీనివాస్ ఆమెను మోసగించినట్టు నిర్ధారించి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు సీఐ సురేష్ తెలిపారు.

సావిత్రీబాయి, జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకేలోని ఐఎస్‌టీ బిల్డింగ్ ఆవరణలో నిర్మించిన సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహాలను వీసీ డాక్టర్ జీవీఆర్‌ప్రసాద్‌రాజు శుక్రవారం ఆవిష్కరించారు. విద్యార్థినులు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని వీసీ పిలుపునిచ్చారు. వీసీ సతీమణి అరుణ, మిహిర ఉమెన్ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ స్వరూపరాణి, రెక్టార్ రమణ, రిజిస్ట్రార్ సుమలత, వర్సిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు. వర్సిటీ ఆవరణలో రూ.4.2 కోట్లతో నిర్మించిన గౌతమి మెస్ బ్లాక్‌ను ప్రారంభించారు.